జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శుక్రవారం 21,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 6

# మహాశివరాత్రి కోసం రామప్పలో పోలీస్ బందోబస్తు

**-రామప్పలో స్థలాలను పరిశీలించిన పోలీసులు**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచప్రసిద్ధి చెందిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో ఈ నెల 26 నుండి 28 వరకు మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తారు. కాగా మహాశివ రాత్రి పండుగను పురస్కరించుకొని గురువారం రామప్ప దేవాలయంలో ములుగు డిఎస్పీ ఎన్. రవీందర్, ములుగు సిఐ వి. శంకర్, స్థానిక వెంకటాపూర్ ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో ఎండోమెంట్ అధికారులు టెంపుల్, పార్కింగ్ స్థలాలను, రామలింగేశ్వర స్వామి కళ్యాణం చేసే స్థలాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా క్యూ లైన్ల ఏర్పాటు వంటి విషయాలను చర్చించారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి నైపుణ్య శిక్షణాభివృద్ధి కేంద్రం ఏర్పాటు

**దామెర, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి ):**

హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదెల్లలోని సాగునీటి పారుదల శాఖకు సంబంధించిన పాత భవనాలు ఖాళీగా ఉండటంతో అందులో మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం ల్యాదెల్ల గ్రామంలోని సాగునీటి పారుదల శాఖ సంబంధించిన భవనాలను వివిధ శాఖల అధికారులతో కలిసి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులతో కలెక్టర్ అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ.. మహిళా సంఘాల సభ్యులకు ఆసక్తి ఉన్న రంగాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయడంతో పాటు వారికి నైపుణ్యాభివృద్ధిని సాధించే విధంగా నైపుణ్యాభివృద్ధికి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు ఇరిగేషన్ కు చెందిన పాత భవనాలకు మరమ్మతు పనులతో పాటు తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, టాయిలెట్స్, విద్యుత్తు, లైటింగ్, పెయింటింగ్, తదితర పనులు పూర్తి చేసినట్లయితే నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం తో పాటు చిన్న తరహా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయవచ్చునని పేర్కొన్నారు. మండలంలోని స్వయం సహాయక సంఘాలకు కావాల్సిన శిక్షణ, వనరులను సమకూర్చేందుకు పరిశీలించినట్లు తెలిపారు. వి- హబ్ , పరిశ్రమలు, ఐటి శాఖలతో ఒప్పందం చేసుకుని ఈ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంతో పాటు చిన్న తరహా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై చర్చించనున్నట్లు చెప్పారు. ఈ కేంద్రాన్ని ప్రారంభించేందుకు అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను తయారు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ జనపనార ( జ్యూట్) సంచుల తయారీ, ఇతర జ్యూట్ ఉత్పత్తులను మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టేందుకు, మహిళలకు మిషన్, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, బ్రాండింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, కుట్లు అల్లికలు, మగ్గం, రెడీమేడ్

వివరాలు 2లో...



# 57వ డివిజన్ నుండి బీజేపీలో చేరిన మహిళలు

**-మహిళల ఆర్థిక అభివృద్దే బిజెపి లక్ష్యం...**
**-బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మరెడ్డి.**

4



# విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలి

**-రామానుజాపూర్ ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

4



## మహిళల ఆర్థిక అభివృద్ధికి నైపుణ్య శిక్షణాభివృద్ధి కేంద్రం ఏర్పాటు



దుస్తుల తయారీ, కంప్యూటర్, తదితర అంశాలలో శిక్షణను ఇచ్చేందుకు ఈ శిక్షణ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో మేన శ్రీను, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 57వ డివిజన్ నుండి బీజేపీలో చేరిన మహిళలు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి20, ప్రజాజ్యోతి.**

బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి మరియు బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి. గురువారం రోజు హనుమకొండ జిల్లా 57వ డివిజన్ పరిధిలోని వికాస్ నగర్ లో జరిగిన కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు మధుచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో అమ్మ భద్రకాళీ సొసైటీ అధ్యక్షురాలు బోగోజు స్వరూప రాణి, దాదాపు 100 మంది మహిళలు బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి కొలను సంతోష్ రెడ్డి, రావు పద్మ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మహిళలకు పట్టాంకట్టింది అని వారి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుంది అని అందుకోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టింది అని వాటిని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లికార్జున్ రావు, మ్యదరబోయిన కనకయ్య యాదవ్, దినేష్, ప్రశాంత్, అశోక్, రామచందర్, రాజ్ కుమార్, వెంకట్రమణ, నవజీవన్, భాగ్యలక్ష్మి, బొంగు కనకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి సందర్భంగా కోట గుళ్ళలో శ్రీరామ భజన మండలి భజనలు




**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 20 :** గణపురం ఈనెల 26 బుధవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా శివ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గణపురం మండల కేంద్రానికి చెందిన శ్రీరామ భజన మండలి సభ్యులు భజనలు నిర్వహించనున్నారు. బుధవారం అర్ధరాత్రి లింగోద్భవ సమయం అభిషేకం అనంతరం శ్రీరామ భజన మండలి సభ్యులు ఆలయ ప్రాంగణంలో భజనలు చేయనున్నారు. భజన కార్యక్రమం నిర్వహించే శ్రీరామ భజన మండలి సభ్యులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆహ్వానం పలికింది.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య,భోజనం అందించాలి

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర - రామానుజాపూర్ ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** విద్యార్థులకు నాణ్యమైన, విద్య,భోజనం అందించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఆదేశించారు. గురువారం వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ జిపి పరిధి చెంచుకాలనీ ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ మెనూ ప్రకారంగా భోజనం నాణ్యతంగా రుచికరంగా అందిస్తునారా,విద్య బోదిస్తున్న తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ డైనింగ్ హాల్,పడక గదులు,పరిసరాలు,స్టోర్ రూం,వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పిల్లలకు స్వచ్ఛ మైన,రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహారం సిద్ధం చేయాలని అన్నారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ,విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టుపై ఎలాంటి సందేహాలున్న సమాధానాలు చెబుతూ విద్యాబోధన అందించాలని సూచించారు. విద్యార్థుల పట్ల తమ స్వంత పిల్లల్లా శ్రద్ధ వహిస్తూ,మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు.ముఖ్యంగా ఆదివారం మెనులో విద్యార్థులకు అందించే భోజనం ఫోటోలు గూగుల్ షీట్ లో పంపాలని ఆదేశించారు.ఇలాంటి ఆకస్మిక తనిఖీలు ఎప్పుడూ చేపడతామని,ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# దగాపడ్డ ఆటో కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ అండ : దాస్యం వినయ్ భాస్కర్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి20, ప్రజాజ్యోతి.**





శ్రీ చైతన్య పొదుపు పరపతి పరస్పర సహాయక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ చీఫ్ విప్ హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలు కానీ హామీలు మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆటో కార్మికులను దగా చేసింది. దగా పడ్డ ఆటో కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. గత 30 సంవత్సరాలుగా ఆటో కార్మికుల పక్షాన ఆటో డ్రైవర్ సోదరుల సమస్యలపై వారికి అండగా ఉంటున్నాం. త్రి చక్ర పొదుపు మరియు పరపతి సహాయ సహకార సంఘం ఏర్పాటుతో ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల నుండి ఆటో డ్రైవర్ సోదరులకు విముక్తి లభించింది. శ్రీ చైతన్య పొదుపు మరియు వరుపతి పరస్పర సహాయక సహకార సంఘం ఏర్పాటు సంతోషకరం. ఒకరి కోసం అందరం అందరికోసం ఒక్కరు అనే స్ఫూర్తితో ఐకమత్యంగా ఉండాలని సూచించారు. సంఘాలు సంఘటితంగా ఉంటేనే సమస్యలు ఎదుర్కొగలం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ద్విచక్ర పొదుపు సంఘం నిర్వాహకులు రవీందర్ రెడ్డి, శ్రీ చైతన్య పొదుపు సంఘం అధ్యక్షుడు ఉప్పుల రాజేందర్, ఉపాధ్యక్షులు బల్నూరి రవి, ప్రధాన కార్యదర్శి రామచందర్, కోశాధికారి సురేష్, బచ్చు రవీందర్, గన్నబోయిన గణేష్, సూర రవి , సుదర్శన్ , రోకుల రవి, బచ్చు అనిల్, సంతోష్ ,శరత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వరంగల్ హైవే పై గుంతలు పూడ్చిన వర్ధన్నపేట పోలీసులు

**వర్ధన్నపేట ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):**



వర్ధన్నపేట మండలం కట్రాల గ్రామంలో ప్రధాన రహదారిపై గుంతలు పోలీసులచే స్థానికులు పూడ్చారు ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారిపై లోతైన గుంతలు ఏర్పడడంతో వాహనదారులకు ప్రమాదాలు పొంచి ఉన్న నేపథ్యంలో గమనించిన వర్ధన్నపేట పోలీసులు స్థానికులచే గుంతలను పూడ్చివేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు స్థానిక సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాలికకు ఆర్థిక సహాయాన్ని అందించిన మరిపెడ యాదవ సంఘం



**మరిపెడ, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం మేడిద పల్లి నుండి మరిపెడకు ఆటోలో వస్తున్న సమయంలో లారీ ఎదురుగా వచ్చి ఆటోని ఢీకొనడంతో మరిపెడ బంగ్లా సెయింట్ అగస్టీన్ స్కూల్ ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని వలక సమంత యాదవ్ కు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబానికి హాస్పిటల్ ఖర్చులతో మరింత భారం ఎక్కువైంది ఈ సంఘటన తెలుసుకున్న మరిపెడ మండల యాదవులు మరిపెడ మండల యాదవ సంఘం నుండి స్పందించి యాదవ సంఘం తరపున చిన్నారి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం గురువారం 12500 రూపాయలను ఆర్థిక సహాయం అందించడం జరిగింది.. ఇంకా మనసున్న దాతలు ఎవరైనా ముందుకొచ్చి తమకు తోచిన సహాయం చేయగలరని ఆ చిన్నారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు రేఖ అశోక్ యాదవ్,రేఖ రమేష్ యాదవ్,కలంచెర్ల వెంకన్న యాదవ్,ఉడుగుల రాజు యాదవ్,మారబోయిన రమేష్ కాట్రాజ్ యాదవ్,మట్టిపల్లి సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయాలి




**నర్సంపేట ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
నర్సంపేట పురపాలక సంఘం కమిషనర్ జోనా ఆదేశాల అనుసారంముగా టి సంపత్ మేనేజర్ అధ్యక్షతన పురపాలక సంఘం కార్యాలయములో సమావేశం ఏర్పాటు చేయనైనది. టి. సంపత్ మేనేజర్, నాగరాజు సానిటరీ ఇన్స్పెక్టర్ ఇట్టి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పట్టణంలోని వార్డులలో ఇంటి పన్నులు, నీట్టి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వంద శాతం వసూలు చేయాలని వ్యాపారం చేసే వాళ్ళందరూ కచ్చితంగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని 24 వాణిజ్య వ్యాపారస్తులు అందరికీ తెలియపరచగలరు అని వార్డు ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్ కు తెలియపరుచనైనది. ఇట్టి విషయంలో ఎలాంటి అలసత్వం వహించిన మీ పైన శాఖపరమైన చర్యలు తీసుకోనబడును అని తెలిపినారు. అదేవిధంగా పురపాలక సంఘం పరిదిలో గల 24 వార్డులలో వేసవి కాల దృష్ట్యా నీటి సరఫరా పై వాటర్ పైప్ లైన్, చేతి పంపు, మంచినీటి బావి లను పర్యవేక్షణలో భాగంగాముగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజేష్ తనిఖీ చేపట్టడం జరిగినది. ఇట్టి పర్యవేక్షణలో భాగంగాముగా వేసవికాలం సమీపిస్తున్నందున నీటి సమస్యల పైన 24 వార్డులలో పలు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి నల్లా కనెక్షన్స్ ద్వారా వచ్చు వాటర్ రోజు తప్పి రోజు. నీటి సరఫరా చేయవలెను అని పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏదైనా నీటి సమస్య ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని మరియు వాటర్ ఇన్చార్జి, వర్క్ ఇన్స్పెక్టర్లు, లైన్ మెన్ మరియు లిఖేజీ సిబ్బంది లకు తెలియపరచడమైనది. ఇట్టి విషయంలో ఎలాంటి అలసత్వం వహించిన మీ పైన శాఖపరమైన చర్యలు తీసుకోనబడును అని తెలిపినారు. ఇట్టి వార్డు ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్ మరియు పురపాలక సంఘం సమస్త సిబ్బంది పాల్గొనడం జరిగింది. 8

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంపాక్స్ పెన్నుల బహుకరణ

**గణపురం ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
గణపురం మండలంలోని చెల్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వీరనేని రామ్ చరణ్ జ్ఞాపకార్థం గురువారం కంపాస్ బాక్సులు పెన్నులను 70 మంది 9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీర నేని రణధీర్, వొద్దుల గణేష్, మొలుగురి సృజన్ తదితరులు పాల్గొన్నారు.



## రాజలింగమూర్తి హత్య వెనుక కుట్రదారులు కేటీఆర్, గండ్ర వెంకటరమణారెడ్డిలే

### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అకుతోట కుమారస్వామి

**మొగుళ్లపల్లి ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు వ్యవహారంపై కోర్టులో న్యాయపోరాటం చేస్తున్న సామాజిక కార్యకర్త, మాజీ కౌన్సిలర్ భర్త నాగవెల్లి రాజలింగమూర్తి దారుణ హత్య కేసు వెనుక మాజీ మంత్రి కేటీఆర్, మాజీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిలే ఉన్నారని మొగుళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్ అండతోనే మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అనుచరులు హరిబాబు, సంజీవ్, రవి తదితరులు కలిసి ఈ హత్య చేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నప్పటికీ..నేనేం తప్పు చేయలేదని గండ్ర వెంకటరమణారెడ్డి పలికే నీతులు ప్రజానీకం అసహ్యించుకంటున్నారన్నారు. రాజలింగమూర్తి హత్య అత్యంత దారుణమైనదిగా ఆయన అభివర్ణించారు. గండ్ర వెంకటరమ ణారెడ్డికి ఆస్తులు ఎన్ని ఉన్నా..న్యాయపరంగా పోరాడాలే తప్ప..ఒక్క బీసీ నేతను హత్య చేయడం అత్యంత దారుణమన్నారు. ఈ హత్య ఉదాంతాన్ని బీసీ సమాజమంతా గ్రహించి..అధికారం కోసం బీసీలను హతమార్పిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి భరతం పట్టాలని ఆయన పిలుపునిచ్చారు.



## కాంగ్రెస్ మండల నాయకులు ఖబర్దార్

### - బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మహమ్మద్ అక్రమ్



**టేకుమట్ల ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
టేకుమట్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మహమ్మద్ అక్రమ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బుధవారం టేకుమట్ల టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలుగూరి అనిల్ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం బిఆర్ఎస్ నాయకులనువిమర్శించే స్థాయిమీకులేదు గ్రామాలల్లో ప్రజలకు సేవచేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఉంది అని మండల బిఆర్ఎస్ యూత్ నాయకులు అక్రమ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవిగౌడ్ లేకుంటే గతంలో మీ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో చేరేవడా ఎవరు ఎలాంటి వారనేది మండల ప్రజలు గమనిస్తున్నారు. ఏంపేడు,బోర్నపల్లి గ్రామాలలో మీ నాయకుని ప్రవర్తనకు దేహశుద్ధి చేసింది గుర్తుందా అలాగే మండల కేంద్రంలో మహిళతో దెబ్బలు తిన్నది మర్చిపోయారా అట్లాంటి నాయకుని నాయకత్వంలో మీరు నాయకులయ్యారా చెప్పుకోడానికి సిగ్గు ఉండాలి. ఎమ్మెల్యేను గెలిపించే స్థాయి మీ నాయకునిదా అయితే ఇసుక దందా చేయమన్నారా. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పై బిఆర్ఎస్ కార్యకర్తలపై వ్యక్తిగత విమర్శలు చేస్తే ఖబర్దార్. కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి 15 నెలలు గడుస్తున్న ఏ ఒక్కవర్గానికి ఏ ఒక్కకులానికి ఇచ్చిన హామీలల్లో ఏది ఒకటి సంపూర్ణంగా పూర్తి చేయలేదు. తెలంగాణ ప్రజల అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. చేతగాని హామీలు ఇచ్చిన మిమ్ములను రాబోయే స్థానిక ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు రెడ్డి రాజుల రాజు,బోండ్ల ప్రభాకర్,బందెల శ్రావణ్,గొల్లపల్లి జగదీష్ గౌడ్,సట్ల శ్రీధర్,శ్రీపతి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుండి అంగడి స్థలాన్ని కాపాడండి



**హసన్ పర్తి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో కబ్జాకు గురవుతున్న అంగడి స్థలాన్ని కాపాడాలని గ్రామ ప్రజలు గురువారం ఆందోళన చేపట్టారు. ఎల్లాపూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 316లో సుమారు 4.15 గుంటల భూమి ఉంది. అట్టి భూమిని 1981లో అప్పటి గ్రామ సర్పంచ్ పాడి చంద్రారెడ్డి గ్రామ పంచాయితీ అవసరాల నిమిత్తం కొనుగోలు చేసినారు. అట్టి భూమిలో అప్పుడు ప్రజల అవసరాల కోసం అంగడి ఏర్పాటు చేయడం జరిగింది. కాలక్రమేణా సంత ఆగిపోయింది. 1988 సంవత్సరంలో అప్పటి సర్పంచ్ గోలి రామకృష్ణ రెడ్డి అప్పటి మంత్రి రంగారావు సహకారంతో ఎల్లాపూర్ గ్రామానికి పశువుల దవాఖాన కోసం అంగడి భూమిలో నుండి కొంత భూమిని అప్పటి పాలక వర్గం తీర్మానం చేసి కొంత స్థలాన్ని దవాఖాన కోసం కేటాయించడం జరిగింది. అందులో ప్రజల త్రాగు నీటి అవసరాల కోసం మంచినీటి బావిని కూడా తవ్వించడం జరిగింది. తదుపరి రంగారావు సహకారంతో గ్రామ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం హసన్ పర్తి గ్రామానికి వెళ్లి చదువుకంటున్నారని గ్రహించి,ఎల్లాపూర్ కు ఉన్నత పాఠశాలను మంజూరు చేయించారు. అందుకు గానూ అట స్థలం కోసం ఇందులో నుండి కొంత భూమి కేటాయించడం జరిగింది. రెవెన్యూ రికార్డులలో కూడా అంగడి భూమి స్థలం గ్రామ పంచాయతీ అని నమోదు అయినది.

**గ్రామ ప్రజల పాలిట శాపంగా మారిన ధరణి వ్యవస్థ :**
కాలక్రమేణా ధరణి గ్రామ ప్రజల పాలిట శాపంగా మారింది. రెవిన్యూ రికార్డుకు సంబంధించి ధరణిలో పాతవారు పట్టా కాలంలోని రావడంతో కబ్జాదారుల పాలిట వరంగా మారింది. ఇందుకుగాను అధికారులు లంచాలకు కక్కుర్తిపడి వారికి కొత్త పాసు బుక్కులు జారీ చేయడం జరిగింది. ఇట్టి విషయమై పలు మార్లు జిల్లా ఉన్నత అధికారులకు, హసన్ పర్తి తహసీల్దార్ కు,కలెక్టర్ కు కూడా వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఇది ఇలాఉండగా ప్రభుత్వ భూములు కాపాడవలసిన తహసీలాద్ర్ ఇట్టి భూమిని నాలా కాన్వార్శిన్ చేయడం ఎంత వరకు సబబు అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలా అక్రమ సంపాదన కోసం ఎంతటి పని చేయడానికి ఐనా వెనుకాడని అధికారిపై తక్షణమే చట్టరీత్య చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

**జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి :**
జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేసి అక్రమంగా జారీ చేసిన పాస్ బుక్కులు రద్దు చేసి అంగడి భూమిని ప్రజలకు అప్పగించాలని గ్రామ ప్రజలు కోరారు. రెండు మూడు రోజుల్లో జిల్లా కలెక్టర్ స్పందించకుంటే తహసీల్దార్ ఆఫీస్,ఆర్డిఓ ఆఫీస్ ముట్టడి చేస్తామని గ్రామ ప్రజలు హెచ్చరించారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలి

### -బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జీ.కే.రాంబాబు



**సంగెం, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్ నల్లగొండ ఖమ్మం బీజేపీ బలపరిచిన అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించాలని బీజేపీ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు అన్నారు. గురువారం రోజున మండలంలోని కాపులకనపర్తి గ్రామంలో వరంగల్ ఖమ్మం నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి తరపున బిజెపి మండల అధ్యక్షులు డి. చంద్రమౌళి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఎం. డి. రహమతుల్లా,మాజీ ఎంపిటీసీ దేశినేని యాదగిరి రావు,పన్న ప్రముఖ్ ఫైండ్ల శ్యామ్,భోగా కోటేశ్వర్,బిజెపి నాయకులు ఆవునూరి రాజు,సదరం దయాకర్,గట్టి గొప్పుల బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సుకినే సంతాజికి ఘన సన్మానం

**- టి ఆర్ ఆర్ ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్..**



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన నాయకుడు సుకినె సంతాజీని తెలంగాణ రైతు రక్షణ సమితి(టీ ఆర్ ఆర్ ఎస్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. గత ప్రభుత్వంలో ఆరె కులస్తుల కోసం హైదరాబాద్ లో కేటాయించిన భూమి రక్షణకు సంతాజీ శక్తి వచన లేకుండా కృషి చేశారని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వద్దకు సమస్యను తీసుకెళ్లి రూ. కోట్ల విలువైన భూమిని కాపాడిన కార్యదక్షుడు సంతాజి అని కొనియాడారు. సంతాజి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిం చాలని ఆరే సంక్షేమ సంఘం నాయకులు ఆకాంక్షిం చారు. సన్మాన కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం నాయకులు సుకినె సుధాకర్ రావు, అంబిరు శ్రీనివాస్, హింగే రవీందర్, ఎనకమూరి బిక్షపతి, బూర్గుల రామారావు, కరట్లపల్లి నగేష్, కదం రాజు, బిజెపి ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మంతుర్తీ శ్రీకాంత్, పాల్గొన్నారు.

# పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు**




**గణపురం ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
కష్టపడి చదివి పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పే బ్యాక్ సోసైటీ నినాదంసందర్భంగా విద్యార్థులకు ప్యాడ్ లను గురువారం పంపిణీ చేశారు. ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 50 మంది విద్యార్థులకు ప్యాడ్ లు, పెన్నులు ఇతర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరగాలని అందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని ఈ సందర్భంగా సూచించారు. పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసెందుకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్లస్వామి బీసీ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్ దూడపాక దుర్గయ్య ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్ ఇంజపెల్లి రవికుమార్ బొల్లి రమేష్ ఉపాధ్యాయులు ఇన్చార్జి ప్రిన్సిపాల్ భరత్ కుమార్ శ్రీనివాస్ రాంబాబు షకీరా బేగం సరిత కుమారస్వామి సదానందం ముస్తాక్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఎస్ డి సొంద్ మియా నియామకం



**దోర్నకల్ ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
ఖమ్మం ఆంధ్రజ్యోతి ఆటో యూనియన్ కార్యవర్గ సమావేశం గురువారం నిర్వహించి సభ్యుల ఆమోదం మేరకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆటో యూనియన్ అధ్యక్షులుగా ఎస్ డి సొందుమియా, ఉపాధ్యక్షుడు నరిగా ఓదేష్, కార్యదర్శిగా నగేష్, సెక్రెటరీగా కొడవళ్ళ సైదులు, సలహాదారుడు సోలేటి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు శివ, రాము, ఎల్లన్న, అశోక్, రాము, మాధవరావు, నాగేశ్వరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎస్ డి సొందుమియా మాట్లాడుతూ, మాపై నమ్మకం ఉంచి మమ్ములను ఎన్నుకున్నందుకు ఆటో సమస్యలు ఏదున్న ముందుండి పై అధికారులకు తెలిపి తప్పకుండా న్యాయం చేస్తానని సొంద్ అన్నారు. ఈ సందర్భంగా నాపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆటో యూనియన్ల సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. 33

# క్రేన్ కూలి వ్యక్తి మృతి





**భీమదేవరపల్లి ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
బతుకు తెరువు కోసం నల్గొండ నుంచి వలస వచ్చిన వ్యక్తి క్రేన్ కూలి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. క్రేన్ సహాయంతో బావి పూడిక పనులతో జీవనం సాగిస్తున్న నల్గొండ జిల్లా తమ్మడపల్లి గ్రామానికి చెందిన గండికోట ఎల్లయ్య(70) భీమదేవరపల్లి మండలంలోని గట్ల నరసింగాపూర్ గ్రామ శివారులో గల ముస్తఫాపూర్ గ్రామంలోని ఏడుమ్యాకల సంపత్ వ్యవసాయ బావిలో పూడిక తీస్తుండగా ప్రమాదవశాత్తు క్రేన్ కూలడంతో క్రేన్ మీద ఉన్న ఎల్లయ్య బావిలో పడి అక్కడికక్కడే మృతిచెందాడు. బావి లోపల ఉన్న వేల్పుల వెంకటయ్య తీవ్ర గాయలతో ప్రాణాపాయ స్థితిలో ఉండగా మిగిలిన ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. మృతుడికి ముగ్గురు కుమారులు, కూతురు ఉన్నారు. ప్రభుత్వం వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బాలల హక్కులు, బాల్య వివాహ చట్టాలపై అవగాహనా సదస్సు




**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
బాలల హక్కులు, బాల్య వివాహ చట్టాలపై అవగాహనా సదస్సు ను నిర్వహించారు. గురువారం వరంగల్ రూరల్ జిల్లా కేంద్రం లో గల (కేజీబివి) కస్తూరి భా గాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాలలో షేర్ ఎన్జీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల హక్కులు, వివాహ చట్టాలు పైన అవగాహనా కార్యక్రమం చేపట్టండం జరిగింది. ఈ అవగాహనా సదస్సులో (జస్ట్ ఫర్ రైట్స్ చిల్డ్రన్) వరంగల్ మరియు హనుమకొండ షేర్ ఎన్జీఓ కో - ఆర్డినేటర్ తోట శిరీష మాట్లాడుతూ.. బాలలు ఎదురుకుంటున్న సమస్యలు ముఖ్యం గా బాల్య వివాహాలు, బాలకార్మికులు, బడి మానివేసిన పిల్లలు, బాలలపై లైంగిక వేధింపులు మరియు అక్రమ రవాణా మొదలగు సమస్యలు వాటి పరిణామాలు వివరించారు. వాటికి సంబదించిన చట్టాలను పిల్లలకు తెలియ చెప్పటం జరిగింది. నల్లబెల్లి ఎస్ఎచ్ఓ గోవర్ధన్ మాట్లాడుతూ.. పిల్లలు అన్ని రంగాలలో ముందు ఉండాలని దాని కోసం చదువు పైన ఇష్టం పెంచుకొని వారు ఆ దిశగా ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలి అన్నారు. ఐసిపిఎస్ సుమన్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక ప్రకారం బాలలకు హక్కులను అనగా జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు, అభివృద్ధి చెందే హక్కులను వివరిస్తూ బాధ్యతలను గురించి వివరించారు. హక్కులకు భంగం కలిగి నప్పుడు బాలలకు ఉన్నా చట్టల ద్వారా రక్షణ పొందాలి అని చెప్పారు. అంగన్వాడీ సూపర్ వైసర్ అరుణ మాట్లాడుతూ.. సమస్యలు వచ్చిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, కానీ 100 గాని షేర్ ఎన్జీఓ వారికి గాని కాల్ చేసి సమాచారం అందించాలని అవగాహనా కల్పించటం జరిగింది. కేజీబివి ప్రిన్సిపాల్ సునీత బాలలకు సంబంధించిన విషయాలు వివరించిన షేర్ ఎన్జీఓ వారికి, పోలీస్ డిపార్ట్మెంట్ వారికి చైల్డ్ మరియు ఉమెన్స్ డిపార్ట్మెంట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో షేర్ ఎన్జీఓ ప్రతినిధులు ప్రశాంతి, గాయత్రి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# యాదగిరి శేఖర్ రావు గెలుపే లక్ష్యంగా ట్రస్మా భీమదేవరపల్లి శాఖ



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రికగ్నైస్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఇండిపెండెన్స్ అభ్యర్థిగా పోటీలో ఉండడంతో, మండలంలోని కొత్తకొండ, ముస్తఫాపూర్, వీరభద్రనగర్, గొల్లపల్లి గ్రామాలలో భీమదేవరపల్లి ట్రస్మా ఆధ్వర్యంలో పట్టభద్రులను కలుస్తూ, కలవని వారికి ఫోను ద్వారా మాట్లాడి, వాట్సప్ లో యాదగిరి శేఖర్ రావు ఫోటోను పంపి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ట్రస్మా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, హనుమకొండ డివిజన్ కన్వీనర్స్ చెప్యాల గోపాల్ రెడ్డి, పెగడపల్లి రమేష్, భీమదేవరపల్లి మండల ఎమ్మెల్సీ ఇన్చార్జికో కన్వీనర్ అచ్చ అశోక్ పాల్గొని ఓటర్లను కోరుతూ శేఖర్ రావు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగారు.

# పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి



**టేకుమట్ల ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
మార్చి 21 నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అంతర్గత మార్కుల నమోదు ప్రక్రియలో భాగంగా టేకుమట్ల మండలంలోని జడ్పీ హెచ్ఎస్ టేకుమట్ల, వెలిశాల, రాఘవరెడ్డి పేట, గర్మిళ్లపల్లి, కుందనపల్లి, వెంకట్రావుపల్లి, కెజీబివి ప్రభుత్వ పాఠశాలలోనే పదవ తరగతి విద్యార్థుల నిర్మాణాత్మక మూల్యాంకనం రికార్డులను వెరిఫికేషన్ అధికారి కొట్టె ప్రసాద్ నేతృత్వంలో సభ్యులు బి. అశోక్, వి. రవీందర్, ఎం. ప్రకాష్ పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా తెలుగు హిందీ ఆంగ్లము గణితము సామాన్య శాస్త్రము మరియు సాంఘిక శాస్త్రములలో ప్రతి సబ్జెక్టు నందలి 20 మార్కుల చొప్పున నమోదును పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్ అధికారి పలు సూచనలు చేశారు అలాగే మార్పులను ఈనెల 21 నుండి 27 వరకు తారీకు వరకు ఆన్లైన్లో నమోదు చేయవలెనని చెప్పారు వీటికి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తెలియజేయాలని వీటికి సంబంధించి తెలియజేయాలని వాటిని సత్వరమే పరిష్కరించేలా ప్రయత్నం చేస్తామని వారు తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లోమంచి మార్కులుసాధించే దిశగా కృషిచేయాలని చెప్పారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించండి

**- బిజెపి జిల్లా నాయకులు కర్నె రవీందర్**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 41 వ డివిజన్ పరిదిలో బిజెపి జిల్లా నాయకులు కర్నే రవీందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి కి మద్దతుగా గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పలువురు ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా కర్నె రవీందర్ మాట్లాడుతూ శాసనమండలిలో ఉపాధ్యాయుల సమస్యలపై తన గళాన్ని వినిపించి సమస్యల పరిష్కారానికై పోరాటం చేసే నాయకుడు సరోత్తం రెడ్డి అని అన్నారు. కర్నె రవీందర్ తో పాటు పలువురు భాజపా కార్యకర్తలు పాల్గొన్నారు16

## ఇసుక డంపులపై తనిఖీ నిర్వహించిన వర్ధన్నపేట రెవెన్యూ పోలీస్ అధికారులు



**వర్ధన్నపేట ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా కలెక్టర్ , పోలీస్ కమిషనర్ ఆదేశాలతో అక్రమ ఇసుక రవాణా ఇసుక తయారీ డంపుల ను రెవెన్యూ పోలీస్ అధికారులు తనిఖీ నిర్వహించారు. వర్ధన్నపేట మండలంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అసిఫ్ తో పాటు ఎస్ఐ చందర్ పోలీ సు సిబ్బందితో ఇసుక డంపులను తనిఖీ నిర్వహించారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా సిపి కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్సై చందర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ అసిఫ్ లు తెలిపారు. గురు వారం రోజున వర్ధన్నపేట మండలంలోని కొత్తపెల్లి ల్యాబర్తి ఇల్లంద ఆకేరు వాగు పరివాహక ప్రాంతాల్లో ఇసుక డంపులపై తనిఖీ నిర్వహించారు .ఎక్కడ అ క్రమ ఇ సుక రవాణా జరగరాదని ఎక్కడ కనిపించిన వాహనాలతో పాటు వ్యక్తు లపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ భూక్యాచందర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తెలి పారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**గణపురం ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** గణపురం మండలంలో పలు గ్రామాలల్లో, వివాహ వేడుకల మందిరాలల్లో జరిగిన పలువురి వివాహ వేడుకలల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో అడప లక్ష్మణ్ గారి కూతురు వివాహ వేడుకకు హాజరయ్యారు. గణపురం మండల కేంద్రంలో సంపంగి మొగిలి గారి కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరయ్యారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై మంత్రి కోమటిరెడ్డి వాక్యాలను ఖండిస్తున్నాం

**-మాజీ పిఎసిఎస్ ఛైర్మన్, గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**



**గణపురం ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై మంత్రి కోమటిరెడ్డి వాక్యాలను ఖండిస్తున్నామని గణపురం మాజీ పిఎసిఎస్ ఛైర్మన్, గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. భూపా లపల్లిలో బుధవారం జరిగిన రాజ లింగమూర్తి హత్య విషయంలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. హత్య విషయంలో రాజకీయం చేయడం మంచిది కాదని, హత్య కు భూ వివాదాలు కారణమని స్థానిక ప్రజలు, పోలిసులు చెప్పున్నప్పటికి , కావాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు , మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు , మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. మీ పార్టీలో అంతర్గత స్వేచతో కొట్లాడుకునే మీరు ప్రజలను పక్కదారి పట్టించేందుకు చిల్లర మాటలు మానేయాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఎవరి చరిత్ర ఏమిటో ప్రజలకు తెలుసని, ప్రభుత్వంలో ఉన్నది మీరే కదా దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు... మీ అసమర్థ పాలనను కప్పిపుచ్చు కోవడానికి బి ఆర్ ఎస్ పై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.

# ఇద్దరు ఘరానా దొంగలు అరెస్ట్..

**- 17 లక్షల విలువ చేసే 240 గ్రాముల బంగారం స్వాధీనం**

**- పోలీసులను అభినందించిన వరంగల్ పోలీస్ కమిషనర్.**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** గురువారం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అయోధ్య పురం రైల్వే గేట్ వద్ద మడికొండ పోలీస్ వారు వాహన తనిఖీలు చేస్తుండగా ఇద్దరు యువకులు అనుమానస్పదంగా సంచరించడం గమనించి వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా వారిని వివరాలు అడగడంతో పొంతనలేని సమాధానాలు చెప్పడం గమనించి వారిని సెర్చ్ చేయగా ఇద్దరి వద్ద రెండు కవర్ లు గుర్తించి అందులో ఏమి ఉంది అని అడుగగా వారు బంగారం ఉంది అని చెప్పడంతో వెంటనే వారిని అదుపులో కి తీసుకొని ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించగా వారి వద్ద బంగారం లభించింది. ఇది ఎక్కడిది అని వారిని ప్రశ్నించగా ఈ నెల 12వ తేదీ రోజున రాజీవ్ గృహ కల్ప, ఇందిరమ్మ కాలనీ, కడిపికొండ నందు నివాసం ఉంటున్నా కోట శ్రీనివాస్ ఇంట్లో నుండి దొంగిలించ్చాము అని చెప్పడం తో వెంటనే పంచులను తూకం వేసే వ్యక్తిని పిలిచి దానిని తూకం వేయగా సుమారు 240గ్రాములు ఉంది. వీటి విలువ సుమారు 17 లక్షల రూపాయలు ఉంటుంది. నిందితుల వద్ద 8700/- రూపాయలు నగదును స్వాదినం చేసుకోవడమైనది. నేరస్థుల వివరాలు తెలుసుకోగా వారి పేర్లు బానోత్ ఉదయ్ మరియు బిర్రు ప్రణీత్ అని తెలిపినారు. దొంగలను పట్టుకోవడ ంలో ప్రతిభ కనబరిచిన కాజీపేట ఏసిపి తిరుమల్ ని మడికొండ ఇన్స్పెక్టర్. కిషన్ ని, ఖాజిపేట ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ని, ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ ని, కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ ని మరియు వంగర సబ్ -ఇన్స్పెక్టర్ దివ్య ని, మడికొండ సబ్-ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, హెడ్ కాన్స్టేబుల్ రామ్ చందర్, హెడ్ కాన్స్టేబుల్ రామ నాధం, కాన్స్టేబుల్ రాకేష్ మరియు నాగరాజు మరియు ఇతర సిబ్బంది ని వరంగల్ పోలీస్ కమిషనర్ మరియు సెంట్రల్ జోన్ డిసిపి పోలీస్ లను అభినందించారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పులి సర్వోత్తంరెడ్డి ని గెలిపించండి

**డోర్నకల్ ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి వరంగల్,ఖమ్మం, నల్గొండ,జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ పార్టీ అభ్యర్థి పులి సర్వోత్తం రెడ్డి మద్దతుగా డోర్నకల్ మండల కేంద్రంలో ప్రెస్ మీట్ లో బిజెపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ వల్లపు వెంకటేశ్వర్లు డోర్నకల్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి బీజేపీపార్టీ అభ్యర్థి పులి సర్వోత్తంరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. బీజేపీపార్టీ అభ్యర్థి పులి సర్వోత్తంరెడ్డి మందలోరిపల్లె మన ప్రాంత వాస్తవ్యులు అలాగే ఉపాధ్యాయ వృత్తిలో 36ఏళ్ల అపార అనుభవం,ఉపాధ్యాయుల సమస్యల పై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిఅని,గతం లో మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయ సంఘ బాధ్యతలో పనిచేసి రాష్ట్రంలో ఉపాధ్యాయు లందరికీ సుపరిచితులని, పాఠశాలల,ఉపాధ్యాయు ల సమస్యలపరిష్కారానికి కృషిచేసినఅనుభవం ఉంద న్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఉపాధ్యాయ జేఏసీ లో ఉండి వేలాది ఉపాధ్యాయుల ను ఉద్యమంలో భాగస్వాము లను చేశారన్నారు .కొన్ని ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న డిఏ అమలు, పీఆర్సీ అమలు,జివో 317 బాధితుల సమస్యలపరి ష్కారం ఇతర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని మండలిలో ప్రశ్నించే గొంతుకగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బలపరిచిన బిజెపి పార్టీ అభ్యర్థి పులి సర్వోత్తంరెడ్డి కి ఉపాధ్యాయ ఓటర్లు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు లకాన్ లక్ష్మీనారాయణవ్యాస్, మండలాధ్య క్షుడు బానోత్ గణేష్ నాయక్, జిల్లా నాయకులు కాపర బోయిన సత్యనారాయణ,పట్టణ అధ్యక్షుడు దేవానాయక్, మైనార్టీ జిల్లా మోర్చా అధ్యక్షుడు రహీం, బిజెపి జిల్లా కౌన్సిల్ రాయల రాంబాబు, బిసి మండల మోర్చా



అధ్యక్షుడు కొడవండ్ల వెంకన్న, కార్యదర్శి పవన్ కళ్యాణ్, మండల బిజెపి సభ్యులు గుండ వెంకన్న, పంగ నగేష్, బండ్ల విజయ్, హర్షవర్ధన్, రవి, నాయక్, టీస్టాల్ ఉపేందర్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ జిల్లా ఛైర్మన్ కు సన్మానం

**-సింగిల్ విండో మాజీ ఛైర్మన్ గోలి రాజేశ్వర్ రావు..**

**-మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆశీర్వాదం..**



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** నూతనంగా హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టినటువంటి ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన గొర్రె మహేందర్ ను సన్మానించిన సింగిల్ విండో మాజీ ఛైర్మన్ గోలి రాజేశ్వరరావు మరియు ఇతర నాయకులు ఈ సందర్భంగా సింగిల్ విండో మాజీ ఛైర్మన్ మాట్లాడుతూ. ఎస్సీ సెల్ హనుమకొండ జిల్లా ఛైర్మన్ గొర్రె మహేందర్ చిన్న వయసులోనే అధికారం లేని సమయంలో పార్టీ కష్ట కాలంలో అధినాయకత్వము ఇచ్చినటువంటి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తన సొంత డబ్బులతో కార్యక్రమాలు చేయడంలో ముందుండేవాడని అన్నారు అధికారం వచ్చిన తర్వాత నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించి పదవి బాధ్యతలు ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీకి తప్ప ఇతర పార్టీలో లేదని అందుకు నిదర్శనం ఎస్సీ సెల్ హనుమకొండ జిల్లా ఛైర్మన్ గొర్రె మహేందర్ నిదర్శమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంకూరి యాదగిరి, మాటూరు సారయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల యువరాజ్, కడారి సురేందర్, కడారి అశోక్, కడారి కిరణ్, బిఆర్ఎస్ నాయకులు అంబాల కార్తీక్, పాల్గొన్నారు,9

## బహుజనులారా ఏకంకండి

**-అగ్రవర్ణ కుల పార్టీల కుట్రలను తిప్పికొట్టండి**



**టేకుమట్ల ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** అధికార ప్రతిప క్షపార్టీల నాయకులు బిసి నాయకులను ఎగదోసి పావులుగా వాడుకొని ఈ అగ్రకుల పార్టీల నాయకు ల కుట్ర లను గమనిం చకు ండా మండలంలోని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీసీ నాయ కులు ఒకరిపై ఒకరువి మర్శించుక ోవడం సరికాదని భూపాలపల్లి బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్,చాకలి ఐలమ్మ,దొడ్డి కొమురయ్య,షేక్ బందగి వీళ్లను ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో బీసీ, ఎస్సీ,ఎస్టీ అనగారిన ప్రజలను ఏకం చేసి పాపన్న గౌడ్ కలలుగన్న బహుజన రాజ్యం కోసంఏకం కావాలని బీసీలు ఓటర్లు కాదని పాలకులు కావాలని అగ్రవర్ణాల కుల పార్టీల నాయకులను హెచ్చరించారు. ఒకపక్క తెలంగాణ వ్యాప్తంగా బీసీలు ఎస్సీ మైనార్టీలు ఏకమై అగ్రకుల పార్టీలకు బుద్ధిచెప్పి తెలంగాణలో బహుజనరాజ్యాధికా రంకోసంఏకం కావలసి నసమయంఆసన్నమైందని రాబోయే స్థానిక సంస్థఎన్నికల్లో బీసీలు, ఎస్సీలు ఏకతాటి పైకి వస్తే మా పప్పులు ఉడకవని అనే భయంతో అగ్రకుల నాయకుల ఆడిస్తున్న ఆటలకు బలి కావద్దని పొన్నం బిక్షపతి గౌడ్ అన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పులి సరోత్తంరెడ్డి ని గెలిపించండి



**టేకుమట్ల ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి వరంగల్,ఖమ్మం, నల్గొండ, జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ పార్టీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి మద్దతుగా టేకుమట్ల మండల కేంద్రంలో ప్రెస్ మీట్ లో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగపురి రాజమౌళి గౌడ్ మాట్లాడుతూ టేకు మట్ల మండలం లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి బీజేపీపార్టీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిం చారు. బీజేపీ పార్టీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి టేకుమట్ల మండలంలోని మందలోరిపల్లె మన ప్రాంత వాస్తవ్యులు అలాగే ఉపాధ్యా య వృత్తిలో36ఏళ్ల అపార అనుభవం,ఉపాధ్యాయుల సమస్యల పై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి అని,గ తంలో మండల, జిల్లా,రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయ సంఘ బాధ్యతలో పనిచేసి రాష్ట్రంలో ఉపాధ్యాయులందరికీ సుపరిచితులని, పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేసి నఅనుభవం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఉపాధ్యాయ జేఏసీ లో ఉండి వేలాది ఉపాధ్యాయులను ఉద్యమంలో భాగస్వాములను చేశారన్నారు. కొన్ని ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న డిఏ అమలు, పీఆర్సీ అమలు,జివో 317 బాధితుల సమస్యలపరిష్కారం ఇతర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని మండలిలో ప్రశ్నించే గొంతుకగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బలపరిచిన బిజెపి పార్టీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి కి ఉపాధ్యాయ ఓటర్లు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండల బిజెపి ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు,జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి, మండల నాయకులు సంద ప్రభాకర్,కల్లాల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై నిరంతరం నిఘా ఏర్పాటు చేయాలి

**-మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్**



**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):** ఇసుక అక్రమ రవాణా నిరంతరం నిఘ ఏర్పాటు చేయాలని మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్ అన్నారు. గురువారం మహాదేవ పూర్ మండలంలోని బొమ్మాపూర్, ఎల్కేశ్వరం, అన్నారం, పలుగుల,పూసుకు పల్లి, ముద్దుల పల్లి లలో ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24/7 ఇసుక కోసం ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 24/7 ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఇసుక కొరత లేకుండా బుకింగ్ చేయడానికి అవకాశం కల్పించామని తెలిపారు. ఆయా ఏరియాల్లో ఇసుక స్టాకు, గోదావరిలో ఇసుక తీయు విధానాన్ని పరిశీలించారు. స్టాకు పాయింట్, రీచ్ లకు వచ్చు వాహనాలు,లోడింగ్ తో వెళ్ళు మార్గాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేయడానికి సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇసుక రవాణా, లభ్యతపై కఠినమైన నిఘాతో అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. వాహనాలు రద్దీ నియంత్రణకు, నిలిపి ఉంచకుండా వాహనాలు నియంత్రణ చేసేందుకు ఆన్లైన్ బుకింగ్ ప్రకారం. క్రమపద్ధతిలో వాహనాలు రీచ్ కు వచ్చే విధముగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెకింగ్ పాయింట్ ఏర్పాటు ద్వారా నిశిత పరిశీలన జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజి ఎంఐడిసి విసి అండ్ ఎండి సుశీల్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, టీఎస్ఎంఐడిసి పిఓ రంగారెడ్డి, మైనింగ్ ఎడి జయరాజు, తహసీల్దార్ ప్రహ్లాద రాథోడ్, నాయబ్ తహసీల్దార్ కృష్ణ ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. 12

# గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ప్రభంజనం సృష్టిస్తుంది..

**-తెలంగాణలో బిజెపికి విశేష ప్రజాదరణ లభిస్తుంది**



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):** ..తెలంగాణలో బిజెపికి విశేష ప్రజాదరణ లభిస్తుంది అని బిజెపి నాయకులు అన్నారు. తాజా సర్వే ప్రకారం 41 శాతం ఓట్ షేర్ తో బిజెపి బలం పెరిగింది..గ్రాడ్యుయేట్స్ , టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ప్రభంజనం సృష్టిస్తుంద నీబిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు. బిజెపి కి దేశంలోనే కాకుండా , తెలంగాణ ప్రజల్లో కూడా బలమైన ఆదరణ లభిస్తుందని , అన్ని వర్గాల ప్రజల ఆదరణతో, ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే 41 శాతం ఓటు షేర్ సాధించే అవకాశం ఉందని ప్రముఖ సర్వే ఏజెన్సీలరిపోర్ట్ విడుదల చేసిందని, ప్రస్తుతం జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ ప్రభంజనం కనబడుతుందని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు. గురువారం రోజున హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల రివ్యూ సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఘోర పరాభవం తప్పదన్నారు. బిఆర్ఎస్ ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉనికినే కోల్పోయిందన్నారు. ప్రస్తుతం ఈ రెండు పార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయన్నారు. అధికారం లోకి వచ్చి 14 నెలలైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని , అన్ని వర్గాల ప్రజలను ఇబ్బంది పెడుతూ ఇచ్చిన హామీలను వాగ్దానాలను అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ చేసిన మోసానికి నిరుద్యోగ పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధమయ్యారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచనలు , విధానాల పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. టీచర్స్, పట్టభద్రులందరూ బిజెపి వైపు చూస్తున్నారని , జరగబోయే ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కకొమురయ్యలు భారీ మెజారిటీతో గెలిచే అవకాశం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో హుస్నాబాద్ నియోజక వర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి,భీమదేవరపల్లీ మండల అధ్యక్షులు శ్రీ రామోజు శ్రీనివాస్,ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మంతుర్థీ శ్రీకాంత్. భీమదేవరపల్లి, ఎలుకతుర్తీ మండల ఎన్నికల ఇంఛార్జీలు పైడిపల్లి పృధ్వీరాజ్,చిదురాల వెంకటేష్, సీనియర్ నాయ కులు దొంగల కొమురయ్య. ఎల్కతుర్తి మాజీ అధ్యక్షులు కుడుతటి చిరంజీవి,జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి,కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు గందు సారయ్య, ఎల్కతుర్తి , భీ మదేవరపల్లి మండలాల ఎన్నికల ఇంచార్జిలు పాల్గొన్నారు.

# మిత్రుని మరణం-స్నేహితుల ఆర్థిక సహాయం



**నర్సంపేట ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** 2004 -2005 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్ర బృందం మంద రవి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం వారి యొక్కదహన సంస్కారాలకు 33500 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈరోజు ఉదయం అనారోగ్యంతో మృతి చెందిన మంద రవి దహన సంస్కారాలకు చేయూతన అందించిన 2004-05 ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థుల బృందంఈరోజు ఉదయం మంద రవి పరమానందించినారు అది తెలుసుకున్న టువంటి వారి యొక్క మిత్ర బృందం వెళ్లి వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి. దహన సంస్కరాలు చేయడానికి మంద రవి కుటుంబం ఆర్థిక పరిస్థితిని గుర్తించి. విద్యార్థుల నుండి గురువుల నుండి. సేకరణ చేసిన 33500 రూపాయలు . వారి యొక్క కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎస్సి ఫ్రెండ్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ కే నాగార్జున ఫ్రెండ్స్ అసోసియేషన్ కార్యదర్శిగూడూరు సందీప్ . ఫ్రెండ్స్ అసోసియేషన్ కోశాధికారి ఆర్ హరీష్ .ఎం రాజు, బి జగదీష్ ఎస్ రామకృష్ణ, కమ్మంపాటి కిరణ్, రుద్రోజు నరేష్,దండు వెంకన్న, అశోక్, కార్తీక్,కృష్ణ, కపిల్ తదితరులు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. 13

# తొర్రూరు సమస్యలపై నిర్లక్ష్యం విడనాడాలి

**-సమస్యలపై కరపత్రాన్ని విడుదల చేసిన వామపక్ష పార్టీల నాయకులు**



**తొర్రూరు,ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యం విడనాడాలని దశల వారి ఆందోళనలో భాగంగా గురువారం తొర్రూర్ లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తొర్రూరు ప్రాంత సమస్యల పై కరపత్రాన్ని వామపక్ష పార్టీల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ, తొర్రూరులో మంజూరైన వద్ద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని అన్నారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటం తో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తోరూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్,ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అన్నారు. పై డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 22న తొర్రూర్ ఆర్డీవో ఆఫీస్ ముందు తొర్రూర్ ప్రాంత ప్రజా సమస్యల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరుగు నిరసన కార్యక్రమాన్ని ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, సిపిఐ తొర్రూర్ మండల నాయకులు గణపురం లక్ష్మణ్ , సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్ , వీరన్న, జమ్మల శ్రీను, మార్క సాంబయ్య, తిమ్మిడి రవి, ధరావత్ యాకన్న, వెంకన్న, మహేందర్ ,మురళి , బాలు తదితరులు పాల్గొన్నారు.

# వర్ఫ్ బోర్డ్ నిబంధనలను ఉల్లంఘించి ఘనులు ఎవరు..?

**-లక్షల రూపాయలు దండుకున్నారు లక్షణంగా విధులు నిర్వహిస్తున్నారు..**

**-అక్రమాలకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించి, విధుల నుంచి తొలగించాలి**

**-సిపిఎం పార్టీ మండల నాయకులు మాదాసి యాకుబ్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాడేటి దయాకర్**

**పర్వతగిరి ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ సయ్యద్ యాకుబ్ షావాలి బాబా దర్గాలో తలనీలాలు మాయం చేశారనే చర్చ తెలంగాణ రాష్ట్ర మొత్తంలో ఎవరి నోటా విన్న తలనీలాలు మాయం చేసారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల నాయకులు మాదాసి యాకుబ్ అన్నారం దర్గాలో మాట్లాడుతూ అందరూ తలనీలాలు మాయం చేశారని అంటున్నారు ఇంతకీ తలనీలాలు మాయం చేసింది ఎవరు? వారి పేర్లు ఇంతవరకు అధికారులు ఎందుకు బయట పెట్టడం లేదు అని ప్రశ్నించారు. తలనీలాలు మాయం చేసిన విషయంలో ఎంతటి ఘనులు ఉన్న వారిని వదిలిపెట్టేది లేదన్నారు. లక్షల రూపాయలు దండుకున్నారు లక్షణంగా విధులు నిర్వహిస్తున్నారు. వర్ఫ్ బోర్డ్ నియమ నిబంధనలను ఉల్లంఘించి ఎవ్వరికి తెలియకుండా అధికారులకు తెలియకుండా లక్షల్లో కుంభకోణం చేశారని, దర్గాలో విధులు నిర్వహిస్తూ కొంతమందితో చేతులు కలిపి లక్షల రూపాయలు దండుకున్నారు వారిని వర్ఫ్ బోర్డు గుర్తించి వెంటనే విధుల నుంచి తొలగించి అక్రమార్కులు దండుకున్న లక్షల రూపాయలను జమ చేయాల్సిన అవసరం ఎంతైనా అధికారులపై ఉందని అన్నారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాడేటి దయాకర్ మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించి వారిని విధుల నుంచి తొలగించి చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని దర్గా దగ్గర పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అక్రమార్కులు దోచుకున్న డబ్బును త్వరగా రికవరీ చేసి భక్తుల సదుపాయాల కోసం మరుగుదొడ్లను, దర్గా అభివృద్ధి కోసం వినియోగించాలని డిమాండ్ చేశారు.

